క్ర.నం: 74796



"**కమలత్తా!** రెండొందలు డబ్బు కావాలి"
అంటూ వచ్చాడు రంగ, మేడపైన ఉన్న నా గదిలోకి.

గభాలున దక్షిణపువేపు కిటికీ వేసి వచ్చి సోఫాలో కూర్చున్నాను. ఉచ్ఛ్వాస నిశ్వాసల లోంచి విస్కీ వాసన, నడకలో తూలుడు, మాటలో ముద్దతనం, కళ్ళలో జీర, నలిగిన బట్టలు, ఉబ్బిన ముఖం—అతనికి డబ్బెందుకు కావాలో చెపుతున్నాయి అడగకుండానే!

ఇస్తే మళ్ళీ వస్తాడు. ఇవ్వకపోతే చేతి కందిన వస్తువు అమ్ముకుంటాడు. టేబిల్ సొరుగులోంచి రెండువందలు తీసి ఇచ్చాను. "థాంక్స్, అత్తా!" మళ్ళా మళ్ళా అంటూ నిష్క్రమించాడు రంగ.

అమ్మయ్య! పీడ విరగడయింది. గది తలుపులేసి వచ్చి దక్షిణపువైపు కిటికీ తీశాను. గేటు ప్రక్క మూలగా అవుట్ హౌసుకు నున్న చిన్న పెరడు అంతా కనపడుతుంది కిటికీలోంచి.

ఘూర్కా విక్రమ్ భార్య లక్ష్మి అతన్ని చిన్న స్టూలుమీద కూర్చోబెట్టి తల అంటుతున్నది. కొన్ని రోజులుగా నాకు మంచి పార్ట్ టయిమ్ జాబ్ దొరికింది. విక్రమ్ భార్యను కాపురానికి

తూలికా తల్పంగా, పూరిపాకనే ఆకాశ హర్మ్యంగా, పచ్చడి మెతుకులనే పంచభక్ష్య పరమాన్నాలుగా, ముతకబట్టలనే చీని చీనాంబరాలుగా గడిపిన బహు కొద్ది రోజులు నా జన్మకు జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి.

ఇంతలో నా మధుర స్వప్నాన్ని పీడకల చేస్తూ అన్న రాజయ్య, అమ్మ తామర సాక్షి వచ్చి దయానా భయానా వినకపోతే జుట్టు పట్టుకు ఈడ్చుకుపోయారు ఇంటికి నన్ను బలి పీఠంవద్దకు ఈడ్చుకుపోయే బలి పశువులా!

ఆ తర్వాత రఘు ఏమయ్యాడో నాకు ఇప్పటికీ తెలియదు. జీవించి ఉంటే నాకు కనపడకుండా ఉంటాడా? తర్వాత నేను ఎంత ప్రయత్నం చేసినా అతని జాడ తెలియలేదు.

బుద్బుద ప్రాయమైన యవ్వనాన్ని దరిద్రుడైన రఘుకి అర్పించి కటిక దారిద్ర్యం అనుభవించేకన్నా, అప్పుడే ప్రచారంలోకి వస్తున్న సినిమాలలో హీరోయిన్ వేషం వేసి తర తరాలకు సరిపోయే ఐశ్వర్యాన్ని ఆర్జించాలని అమ్మా, అన్నా చెవి నిల్లు కట్టుకొని పోరారు.

చేయగలిగింది మటుకు ఏముంది? డబ్బు

"ఎన్. యాక్షన్" అని రాజారావు అన్న మాట నాకు వినిపించలేదు. అంతులేని అనంతా నందాంబరంలోనుంచి నిర్వేద శోకాంబుధిలోకి మునిగిపోతున్నట్లు, రఘు జీవితంలోంచి ఫేడవుట్ అవుతూంటే నేనుపడ్డ మానసిక వ్యథ మరలా ప్రవహించింది. దావానలంలా మనసును, శరీరాన్ని దహించివేసిన అంతర్వేదన మనసునూ, శరీరాన్ని ప్రకంపింప జేసింది.

ఆ సన్నివేశంలో నటించాను అనటంకంటే శత కోటి అభాగినుల ఆర్తిని ప్రదర్శించానంటే బాగుంటుందేమో!

"కట్ కట్" అని రాజారావు అన్న మాటలు నా చెవిని పడనేలేదు. హృదయంలోని అనురాగ తంత్రి తీవ్రంగా ప్రకంపించి నిర్జీవంగా ఎంత సేపు ఉన్నానో నాకే తెలియదు.

"సుపర్బ్", "మార్వెలెస్", "వండర్‌ఫుల్", "ఎక్సలెంట్" అంటూ చప్పట్లు కొడుతూ చుట్టూ చేరిన టెక్నీషియన్లు నేను నిజంగా నటించానను కొని ప్రశంసలు అందజేస్తూ ఉంటే చిరునవ్వు వచ్చింది.

నా మనసు ఎవరికి తెలుసు? ఆ రోజు నా నటన

# స్పందన స్వప్నం



భా

గమ

చూర్స్తాడు. చూడటానికి ముచ్చటగా ఉండే చిన వాళ్ళది. పొట్టిగా ఉన్నా, పొందికగా ఉండే శరీరం హాలతో, ఆకర్షణీయమైన ముఖ వర్చస్సుతో పైనుండి చూస్తున్నప్పుడు బొమ్మ దంపతుల్లా ఉన్నావారిని చూడటమే కాల క్షేపం అయిపోయింది ఈమధ్య నాకు. లక్ష్మి అవుట్‌హౌస్ బయట కెప్పుడూ రాదు. అందు వల్లన మేనల్లుడి కంట పడలేదు. ఒకరోజు దక్షిణపు వేపు కిటికీలోంచి పరధ్యానంగా బయటకు చూస్తున్న నాకు కనబడ్డది విక్రమ్—లక్ష్మిల అన్యోన్య ప్రేమసరాగం.

అప్పటినుండి కనుల విందు చేసుకుంటూ కుర్చీ కిటికీ ప్రక్కనే వేసి కూర్చుంటున్నాను. వాళ్ళ అన్యోన్యానురాగం చూస్తుంటే జీవితంలో నేను పోగొట్టుకొన్నదేమిటో అర్థం అవుతున్నది. కాని, వాళ్ళను చూసిన నాకు ఏమాత్రం అసూయ కలగడం లేదు, అంతులేని ఆనందం తప్ప. గతం లోకి దృష్టి సారించాను, నా జీవితంలో అలాంటి మధుర క్షణాలు ఏవైనా ఉన్నాయేమోనని.

లేకేం? నా హృదయమూ ఒకప్పుడు ప్రేమతో నిండి ఉండేది రఘు అంటే. రఘు, నేనూ కలసి ప్రేమను పంచుకుంటూ— కటిక నేలనే హంస

సంపాదించే యంత్రంగా మారిపోయాను. కాని, జీవితంలో పరస్పర స్పందనా పూర్వకానుభూతిగా చెప్పుకోగల ప్రేమానురాగాల్ని మళ్ళీ చవిచూడ లేదు.

నటిగా పైకి రావటంకోసం, భవిష్యత్తుకు మొదటి సోపానంగా నా ప్రేమను పణంగా వల చారు అన్నా, అమ్మా!

నేను నటించాను. నటనతోనే జీవించాను. నిజ జీవితంలో నటించాను. సుదీర్ఘ వసంతంలో అనేక మంది ప్రియులను పొందగలిగేదాన్నే! కాని, హృదయపూర్వకంగా ఎవర్నీ మళ్ళీ ప్రేమించలేక పోయాను. కాని, నా హృదయాంతరాలలో నిబిడీకృతమైన నిర్వేదచ్ఛాయలు ఎవరికీ అర్థం కాలేదు. దర్శకుడు రాజారావు ఒకసారి షూటింగ్ సందర్భంలో నాకు ఒక సన్నివేశం వివరిస్తున్నాడు.

ప్రియుడు తనకు జీవితంలో కనపడడని తెలుసుకొన్న ప్రేయసి చూపే హావభావ ప్రకటనలను చిత్రీకరించే దృశ్య మది.

రాజారావు ఏం చెపుతున్నాడో నేను వినటం లేదు. నా ఆలోచన అంతా రఘును వదలి వెళుతున్నప్పుడు నేను పడిన మనోవ్యథపై మరలింది.

చూసిన దగ్గరనుండి డైరెక్టర్ రాజారావుకు నేనంటే విపరీతమైన అభిమానం ఏర్పడింది.

నటనలో అనేకమైన పోకడలు, సందర్భోచిత హావభావ ప్రకటనా రీతులు అనేకం నేర్పిస్తూ నా నటజీవితం సుస్థిర పడటానికి గట్టి పునాదులు వేయసాగాడు. ఆ సినిమా 'భగ్నజీవితో' తారా పథంలో నా స్థానం సుస్థిరమయింది.

డైరెక్టరు రాజారావు నాలోని ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో ఎంతో చేరువ అవసాగాడు. అది చూసి సహించలేక ఆదివరకు రాజారావు ప్రాపుతోవున్న సినీతార చండీ బుసలు కొడుతూ ఒకరోజు తాగి సెట్‌మీదకు వచ్చి నానా అల్లరిచేసి నన్ను కొట్టబోయింది. కానీ అందరూ వచ్చి ఆపారు.

అసూయానలంతో దహించే చండీ అంటే ఆదివరకే సదభిప్రాయంలేదు ఫీల్డులో. ఆ దెబ్బతో చండి ప్రజాభిమానం అనే జారుడు మెట్లమీద కిందకు జారడం, నేనంటే ఫీల్డులో సదభిప్రాయం కలగటం ఒకేసారి జరిగింది.

విషాద సన్నివేశాలను అవలీలగా నటించగల నటిగా ఎంతో పేరు తెచ్చుకున్నాను. ట్రాజెడీ

క్వీన్ అని బిరుదు ఇచ్చారు ప్రేక్షకులు.

నాలోని ప్రతిభను చూసి ఆకర్షితుడైన వ్యక్తి రాజారావు మాత్రమే. ప్రతిభ ప్రతిభను గుర్తిస్తుంది. నాలోని ట్రాజెడీ స్ట్రీక్ ఆయనకు విపరీతంగా నచ్చింది.


విషాదపూరితమైన పాత్రలతో ప్రత్యేకం నాకోసం రూపొందించిన కథలను సినిమాలు తీశాడు రాజారావు. తెలుగు ప్రజలూ నీరాజనా లర్పించి నెత్తిన కూర్చోబెట్టారు. కమలవంటి నటి మళ్ళీ పుట్టబోదన్నారు. పండిత పామర జనరంజకంగా నటించడం నేర్చుకొన్నా కొక్కదానికే కుదిరిందన్నారు. ఫేన్ మెయిల్ ఎక్కువ అయింది. వీధిలో ఒంటరిగా చోటు చేసుకోలేదు.

అదృష్టమంతా తామరసాక్షిదీ, రాజయ్యదీ అనే వాళ్ళంతా. ఫారిన్ లిక్కర్ బాటిల్ లేనిదే రోజు గడిచేదికాదు అమ్మకు. రాజన్న అనుభవించని భోగంలేదు. కీచకుడు కలికాలంలో రాజన్నగా జన్మించాడా అనిపించేది. రాజన్న వాంఛా పరిపూర్తికి ఎంతమంది అభాగినుల జీవితాలు నాశనమయ్యాయో, ఎంతమంది భగ్నహృదయాలు ఆర్తనాదాలు పెట్టారో నాకు తెలియదు.

నావంటి బంగారు గుడ్లు పెట్టే బాతు చేతిలో ఉంటే అన్నకు కొదవేం ఉంటుంది?

ఇన్‌కమ్‌టాక్స్ గొడవ లేకుండా ఉండాలని ఎక్కువ ఆస్తి తనపేర, తన భార్య చంచలపేర, కొడుకు రంగడిపేర పెట్టేవాడు. నే నెప్పుడూ అభ్యంతర పెట్టలేదు. వివరాలు తెలుసుకోవాలని ప్రయత్నించలేదు.

డా. కె. రవీంద్రబాబు



అడుగు పెడదామంటే వీలుకానంతగా ప్రజల అభిమానం పెరిగింది. కుప్పలు తెప్పలుగా డబ్బు వచ్చిపడింది.

ఎంత డబ్బు వచ్చిందో నాకు తెలియదు. అన్నా, అమ్మా దాహంగొని ఉన్నవాళ్ళు మంచినీళ్ళు తెగ బడ్డట్టు డబ్బు సంచుల కెగబడేవారు. ఏంచేసేవారో, ఎలా దాచేవారో నేను పట్టించుకునేదాన్ని కాదు.

ఎంత పేరు సంపాదించినా, ఎంత డబ్బు వచ్చినా, సిరి సంపదలతో తులతూగుతూ ఐశ్వర్య భాగ్యానికి నోచుకున్నా తామరాకు మీది నీటి బొట్టులా ఉండిపోయానే కానీ హోదా ప్రదర్శించలేదు. అహంకారం కానీ, గర్వం కానీ నాలో

నాకు పేరు ప్రఖ్యాతులు వచ్చిన తర్వాత ఎక్కువగా వైభోగం అనుభవించింది రాజన్నే! అమ్మ లిక్కర్ బాటిల్ తీసుకొని ఒక మూలపడి ఉండేది. "నా కమల మహారాణి, కమల కాలిగోళ్ళకు సరిపోరు సినిమా తారలెవ్వరూ" అంటూ గొణుక్కునేది తనలో తానే.

రాజన్న ది లాసా ఎక్కువ అయింది. నన్ను బుక్ చేయటానికి వచ్చిన వాళ్ళను ఎన్నివిధాలుగా ఉపయోగించుకోవాలో అన్నివిధాలుగా ఉపయోగించుకునేవాడు. తెల్లవారి లేవకముందే పడిగాపులు కాసేవారు అన్నకోసం. ఆయన అభిరుచులు, అలవాట్లు తెలుసుకొని సంతోషపెట్టే ప్రయత్నం చేసేవారు. కొత్త కారు కావాలంటే నిముషంమీద వచ్చేది.

ఇంతలో రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది. పరిశ్రమ దెబ్బతిన్నది. ఎక్కువగా సినిమాలు తీయలేకపోయారు.

అంతులేని ఖర్చుకు, అర్థంలేని విలాసాలకు జీవం నెత్తిమీద సవారీ చేయటానికి అలవాటుపడిన అన్నకు పొదుపుగా జీవించాలంటే ప్రాణాంతకమైంది. పైగా యుద్ధంవలన ధరలన్నీ పెరిగి ఖర్చులు ఎక్కువ అయ్యాయి. ఫారిన్ లిక్కర్ దొరకటం కష్టమయింది—ఎన్నో రెట్లు డబ్బు ఎక్కువ గుమ్మితే తప్ప! అమ్మ లిక్కర్ బాటిల్స్‌తో అన్న పొదుపు ప్రారంభించాడు. నాటు సరకు అలవాటు చేశాడు. మొదట్లో గొడవ చేసింది కాని, చేసేదిలేక వూరుకుంది. నాటు సారా అలవాటుతో మనిషే మారిపోయింది. తెగ తాగితాగి త్వరలోనే కాలం చేసింది అమ్మ. తన ఖర్చులు, విలాసాలు ఏమాత్రం తగ్గించలేదు అన్న. అంతకుముందు ఆరేడేళ్ళలో సంపాదించిన ఆస్తి అంతా ఆరేడు నెలలలోనే కైంకర్యం చేశాడు. ఒక్కొక్కటిగా నా నగలు, సామానులూ తనఖాలోకి వెళ్ళపోగాయి. కొద్ది రోజులుంటే నిరాధారంగా ఉండిపోవాల్సిన

స్థితి వచ్చేదేమో!


ఇంతలో ఇండస్ట్రీ కొంచం గుక్క తిప్పుకొంది. మళ్ళీ కొద్ది గొప్ప బుకింగ్స్ రాసాగాయి. అన్నయ్య ప్రాణం నిలిచింది. మళ్ళీ వెనుకటి కంటె జోరుగా జల్సాలు చేయసాగాడు. అప్పుడే ఫీల్డులోకి వచ్చిన యువకవి రవి పరిచయం అయ్యాడు. రవి నాకంటే ఒకటి రెండేళ్ళు చిన్న వాడు. అఖండ ప్రజ్ఞాశాలి. నేనంటే ఎందుకో విపరీతమైన ఆరాధనాభావం. నేను నటించలేనంత గొప్ప పాత్రను రచించటమే తన జీవితాశయం అనేవాడు. తన జీవితాశయం నెరవేరే అవకాశం కూడా లేదని అంటూండేవాడు. నేనంటే ఎందు కయ్యా ఇంత అభిమానం అంటే—"మీ పాత్రలను చూచి వచ్చిన ప్రేరణతోనే నేను కవి నయాను. మీరే నా గురువూ, హితులూ, దైవమూ" అనే వాడు.

"బాగుంది. నీ పైత్యం" అనేదాన్ని. నా

రవి రచనకు నా నటన జోడై ఎన్నో కళా ఖండా లన దగిన చిత్రాలొచ్చాయి ఆరోజుల్లో. రాజారావుగారి తర్ఫీదులో నటిని అయిన నేను నటనలో నా పూర్తి శక్తిని ప్రదర్శించటానికి తగి నటువంటి పాత్రలను సృష్టించే వాడు రవి. నేను నటనలో పరాకాష్ఠనందుకోవటానికి రవి పాత్రలు నా కవకాశం ఇచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం ఆగిపోయి, మళ్ళీ దేశం ప్రజలు వూపిరి పీల్చు కుంటున్న ఆ తరుణంలో మరోసారి జైత్రయాత్ర సాగించాను ఆంధ్రదేశంలో.

నటిగా సంపూర్ణత సాధించిన వ్యక్తిగా తెలుగు దేశమంతా నన్ను గౌరవించింది. నిజానికి ఆ గౌరవం పొందవలసిన వ్యక్తి రవి అనిపించేది. అలాగే చెప్పే దాన్ని కూడాను సభలలో! చివరకు నాతో పాటు రవిని కూడా సన్మానించడం మొదలెట్టారు.

రవి భార్య పద్మ అదివరకే అసూయాగ్నితో మండిపోతున్నదేమో! ఇప్పుడు అనుమానాగ్నికీలలో



దహించుకుపోతూ రవిని అనేకమైన మానసిక క్షోభలకు గురి చేసింది. బహు సున్నిత మనస్కుడైన రవి ఇంటిలో పోరు తట్టుకోలేక పోయాడు. కొన్నా ళ్ళకు మనోవేదనతో పిచ్చి వాడయ్యాడు. అనంతం లోకి చూస్తున్న శూన్య దృక్కులు తప్ప మాటా పలుకులేని స్థితిలో ఉండిపోయాడు.

రవి ఇలా అవటం నాకెంతో బాధను కలిగించింది. ప్రియుడిని ఎప్పుడో పోగొట్టుకున్నాను. ఇప్పుడు తమ్ముడుండీ లేనివాడయ్యాడు. అన్నింటి కన్నా ఎక్కువ బాధను కలిగించేది రాజన్న—"ఆ దౌర్భాగ్యుడు రవి పీడ వదిలింది" అనేప్పుడు.

యాంత్రికంగా రోజులు వెళ్ళ బుచ్చు తూండేదాన్ని. రవి సృష్టించినంత ఉదాత్తమైన పాత్రలు లభించలేదు మరలా. చెట్టు పేరు చెప్పి కాయ లమ్ముకున్నట్లు వెనుకటి నా నటనాశక్తి గుర్తు చేసుకుంటూ చూసే వారు ప్రజలు నా చిత్రాలను.

షూటింగ్ ఎక్కడ ఉంటే అక్కడ హాజరయ్యే వాడు. నే నెక్కడ బాధపడిపోతానో అని వెయ్యి కళ్ళతో కనిపెట్టి ఉండేవాడు. క్షమలి నీడ రవి అనేవారు. పేపర్లనిండా మా ప్రేమ కలాపాల షరనలే ఉండేవి నిజానికి మామధ్య అక్కా తమ్ముళ్ళ కుండవలసిన అనుబంధం తప్ప వేరేమీ ఉండేదికాదు. భాతృప్రేమ అంటే ఎరుగని నాకు రవి సోదర ప్రేమానుబంధం అంటే ఏమిటో రుచి చూపించాడు. పవిత్రమైన మా అను బంధం లోకం దృష్టిలోనూ రాజన్న దృష్టిలోనూ మలినమైనది.

"ఈ దరిద్రుడి కళ్ళు నీ మీద పడినయ్యేమి" అనే వాడు రాజన్న. ఎన్ని విధాలుగా అవమానించా లనో ప్రయత్నం చేసే వాడు రవిని. ఏమీ పట్టించుకునే వాడు కాడు రవి. వయసులో చిన్న వాడితో ప్రేమకలాపం సాగిస్తున్నానంటూ ప్రచారం సాగించారు సినీ ఫీల్డులో నా మీద!

అప్పుడు నా జీవితంలో ప్రవేశించారు రమణ గారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత అంతులేని సిరిసంపదలు కల రమణ గారు నిర్మాతగా వచ్చి మద్రాసులో సెటిల్ అయ్యారు.

నన్ను బుక్ చేసుకొందామని ఒకరోజున మా ఇంటికి వచ్చిన రమణ్ణగారు నన్ను చూసిన క్షణం నుంచీ ఎంతో అభిమానం, ఆదరం, ఆప్యాయతా, అనురాగం చూపించసాగారు. నన్ను చూస్తే బాలి కగా చనిపోయిన తన కుమార్తె నరస గుర్తుకు వస్తుందనేవారు. నేను నడిస్తే ఎక్కడ కందిపోతానో అన్నట్లు నాకు కావాల్సిన ఏర్పాట్లు చేయించేవారు. నేను తను తీస్తున్న పిక్చర్‌లో నటిస్తున్నానో, లేదో కూడా తెలుసుకోకుండా ఎక్కడ షూటింగ్‌లో పాల్గొంటున్నా వచ్చి కూర్చునేవాడు. అవుట్ డోర్ షూటింగ్‌లకు కూడా హాజరయేవారు. ఎండకు కందిపోతానేమో అని గొడుగుపట్టుకు నిల్చునేవాడు. నాకు పాలు, తేనె, పండ్లరసం అందిస్తూండేవారు. మేము ఉండే చనలో అన్ని సదు పాయాలూ ఏర్పాట్లు జరిగేట్లు చూసేవారు, అవుట్‌డోర్ షూటింగ్‌లో ఉన్నప్పుడు.

ఇదంతా మళ్ళీ ఒక పెద్ద దుమారం లేపింది ఫీల్డులో. కమల వలలకి మునగచేప చిక్కింది అని గోల మొదలయింది.

తండ్రి ప్రేమ అంటే ఎరుగని నాకు మొదటి సారిగా జీవితంలో ఎదురయిన పితృప్రేమకు సంతోషిస్తున్న నన్ను అపనిందలు ఏమీ బాధ పెట్టలేదు.


సినీతారగా జాజ్వల్యమానంగా ప్రకాశించే దశ ప్రారంభమయింది నా జీవితంలో.

అనేక భారీ చిత్రాలు నిర్మించారు రమణగారు. కళ్ళు మిరిమిట్లు గొలిపేటట్లు భారీ సెట్టింగ్‌లు వేసేవారు. ఒక్కో సినిమాకు కొన్ని వేల రూపాయలు నేను ధరించే దుస్తుల మీద ఖర్చు పెట్టేవారు. నేను వేసుకునే నగలు గిల్టువి కాకుండా బంగారంతో చేయించేవారు.

నేను ధరించే నగలూ, చీరలూ మా ఇంటికి పంపే వారు షూటింగ్ అయినాక. నేను ఉంటున్న ఇల్లు బాగా లేదని త్యాగరాయనగర్‌లో ఈ ఇల్లు కట్టించి ఇచ్చారు. ఆయన ఎన్నో ఇస్తున్నా ఇంకా గుంజేవాడు రాజన్న ఏదో ఒక నెనంతో.

అమ్మాయికి పచ్చల పతకం లేదంటూ ఎవరో జమీందారుగారు అమ్మేస్తుంటే రెండు లక్షలు పెట్టి కొనిపించాడు రమణరావు గారి చేత. మంచి వజ్రాల హారం లక్ష రూపాయలు పెట్టి కొని పించాడు. మరకత మాణిక్యాలు, మంచి కెంపులు, ఆణిముత్యాలు ఎన్నో ఆయన చేత కొనిపించాడు. రమణగారు కొంటున్నారని అన్న అడుగుతున్నాడో, అన్న అడుగుతున్నాడని రమణగారు కొంటున్నారో అర్థం అయేది కాదు.

సినిమా జీవితంలో అదృష్టం అందలం ఎక్కిం చటం ఒక్కోసారి బుక్కా ఫకీరును చేయటంకద్దు. రమణగారు వద్దంటున్నా వినకుండా ఆయన పెంపుడు కొడుకు ఒక భారీ హిందీ చిత్రం నిర్మిం చాడు. హిందీ తారలు నటించిన భారీ




మొత్తాలే కాకుండా అనుభవం లేనందువల్ల, హిందీ ఫీల్డు కొత్త అవటం వలన నిర్మాణం ఖర్చు తడిసి మోపెడయింది. సినిమా విడుదలయిన వెంటనే తిరిగొచ్చాయి ఖాళీ డబ్బాలు. పది తెలుగు సినిమాలు తీసి ఫెయిలయినా రానంత నష్టం వచ్చింది ఒక్క హిందీ సినిమాలోనే! రమణగారి ఆస్తి సర్వంపోయి కట్టుబట్టలతో మిగిలారు. నా వద్ద ఉండమని ఎంత బతిమిలాడినా వినకుండా స్వగ్రామం వెళ్ళిపోయారు.

ఆయన వల్ల ఎన్నోమేళ్ళు పొందిన వారెవరూ— ఆఖరుకు రాజన్నతో సహా ఆయన సంగతి పట్టించుకోలేదు. సినీ ఫీల్డు గాసిప్‌లో ఆయనకు పట్టిన దౌర్భాగ్యం గురించిన కబుర్లు వినవచ్చేవి.

"అయ్యో పాపం" అనే వాళ్ళు గాని, ఆదరించే వారు లేరు. సానుభూతిని చూపే వారు సహాయం చేసిన వారు లేరు. రమణగారు మళ్ళీ మద్రాసు తిరిగి రాలే. ఆయన జీవించి ఉన్నాడో, లేడో కూడా ఎవరికీ తెలియదు.

నాతో పాటు ఫీల్డులో ప్రవేశించిన నటీనటులు రిటైరయిపోవన్నాపోయారు. లేదా వృద్ధ పాత్రలు ధరిస్తున్నారు. నాకు మాటుకు రిటైర్‌మెంటు కనుచూపు మేరలో కనిపించలేదు. ఎవర్‌గ్రీన్ హీరోయిన్‌గా చలామణీ అవసాగాను. మొదటి రిపబ్లిక్ డే రోజున కొత్త తెలుగు పిక్చర్ షూటింగ్ మొదలెట్టారు. హీరోగా నూనుగు మీసాల యువకుని తీసుకుని వచ్చారు. నా పక్కల నిలబడటానికి బెదిరే వాడు హరి. కొడుకు వయస్సులో ఉన్న వాడితో తో వేషం కడుతున్నాను. చిత్రం ఏమిటో నటనలో తప్పటడుగులు వేస్తున్న హరికి తగిన ప్రోత్సాహం ఇచ్చి నటుడిగా నిలబడేట్లు నా శాయశక్తులా సహాయపడ్డాను. త్వరలోనే బెరుకుపోయి హరి ఎంతోకాలం నుంచి సినిమాలలో నటిస్తున్న వాడిలా వ్యవహరించ సాగాడు. నేనంటే ఎంతో అభిమానం చూపేవాడు. కృతజ్ఞత తొణికిసలాడుతూండే ముఖంతో నీడలా నా వెంట వచ్చేవాడు.

మళ్ళీ అల్లరి మొదలయింది ఫీల్డులో! కొడుకు వయసు వాడితో కమల ప్రణయాల్లాపాలు సలుపుతున్నదంటూ!

ఇన్నాళ్ళు నా గురించి ఎవరేమన్నా పట్టించుకునే దాని కాదు కాని హరికి, నాకూ అర్థంలేని సంబంధం అంటగడుతూంటే ఓర్చుకోవటం కష్టమనిపించేది—హరి ఈ కట్టు కథ విన్నప్పుడల్లా పండ్లు పటపటా నూరి ఉద్రేకంతో ఊగిపోయేవాడు. ఎంతో కష్టం మీద శాంతింప చేయగలిగే దాన్ని. మొరిగే కుక్క కదిలించిన కొద్దీ రెచ్చిపోతుందనీ, ఉపేక్షగా వదిలివేస్తే త్వరలో గప్‌చిప్ అయిపోతుందనీ చెప్పాను.

సినీ తారగా నా సుదీర్ఘ జీవితానికి స్వస్తి చెప్పాలని నిశ్చయించుకున్నాను. నా నిర్ణయం తెలియజేస్తే ఎవరూ ఒప్పుకోరు. కమల లేని సినీ పరిశ్రమ ఏమిటనే రోజులవి. అందరూ అలా అనుకుంటున్నప్పుడే రిటైరయితే పరువూ మర్యాదా దక్కుతుంది. ఇంకా కొన్నేళ్ళు హీరోయిన్‌గానే వేషాలు వేసి, కమల ఇంకా హీరోయిన్‌గా పనికిరాదు అనే మాట వచ్చాక రిటైరయితే బాగుండదనిపించింది.

నా నిర్ణయం త్వరలోనే అందరకూ తెలిసింది. నిర్మాతలూ, దర్శకులూ, టెక్నీషియన్లు నటీనటులు— అందరూ మా ఇంటికి వచ్చి నా నిర్ణయం మార్చుకోమని నచ్చచెప్ప సాగారు.

నేను లేని సినీ ఫీల్డు ఊహించుకోవటమే కష్టం అన్నారు. కొత్తగా వచ్చిన హీరోయిన్ల కన్న గ్లామరస్‌గా ఉన్న నేను రిటైర్ అవ్వాల్సిన అవసరం ఏమిటన్నారు.

ట్రాజెడీ పిక్చర్సు ఇక తెలుగులో ఇప్పట్లో రావన్నారు. అందరి ఆదరాభిమానాలు నాకు లభ్యమవుతున్న తరుణంలోనే రంగంలోనుండి నిష్క్రమించడం ఉత్తమమని నిర్ణయించుకొన్నానని చెప్పాను.

అందరి కంటె రాజన్న ఎక్కువ బాధపడ్డాడు. దిగులు కూడా పడ్డాడేమో! సినీఫీల్డు నుండి నేను రిటైరయినాక ఎక్కువరోజులు బతకలా!

అన్న పోతేనేం? సాక్షాత్తు కీచకుని అంశతో పుట్టిన రంగి అప్పటికే పూలరంగడిలా తయారయి ఉన్నాడు. నచ్చిన ఆడదాన్ని సొంతం చేసుకొనటానికి ఎంత ప్రయత్నమయినా చేసేవాడు. ఉచితానుచితా లెరుగని వాడి కోర్కెలకు వివాహిత స్త్రీలా, కాదా అనే విచక్షణ ఉండేది కాదు. వాడి వలన శీలం పోయిన ఒక వివాహిత స్త్రీ ఆత్మహత్య చేసుకోవటం అందరినీ కలచి వేసింది కాని, వాడీషణ్మాత్రమూ చలించలేదు.

డబ్బు అడిగిన వెంటనే ఇవ్వకపోతే ఏ వస్తువు దొరికితే ఆ వస్తువు తీసుకొని వెళ్ళి అమ్ముకోవటమో, తాకట్టు పెట్టటమో చేస్తుండేవాడు. అందుకని సాధారణంగా అడగగానే డబ్బిస్తుండేదాన్ని.

నా జీవితంలో ఎన్నో భోగాలనను భవించాను. మహత్తరమైన కీర్తి ప్రఖ్యాతులు పొందాను.

పెళ్ళాడక పోయినా రఘు ప్రేమ తండ్రి ప్రేమో తెలియక పోయినా రమణ గారి వద్ద తండ్రి ప్రేమ, రాజన్న వద్ద నాకు లభ్యం కాని సోదర ప్రేమ రవి వద్ద, పుత్రప్రేమ హరి వద్దా పొందాను.

అన్నీ అపార్థాలకు దారి తీశాయి.

అమృతాన్ని ఇచ్చిన చేతితోనే కాలకూట విషాన్ని ఇచ్చింది సినీ ఫీల్డు నాకు.

క్రమంగా వృద్ధాప్యం వచ్చేస్తున్నది శరీరానికి. మానసికంగా ఎప్పుడో వృద్ధురాలి నయాను.

ఎవరయినా భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండటం చూసినప్పుడు, అన్నాచెల్లెళ్ళు, తండ్రికూతుళ్ళు తల్లీ కొడుకులు ఆప్యాయంగా ఉండటం చూసినప్పుడు అంతులేని సంతోషం కలుగుతుంది నాకు.

జీవితంలో నాకు మిగిలిన వరం అనురా[illegible] స్పందించ గల హృదయం మాత్రమే.

అవుట్‌హవుస్ దగ్గర ఘూర్ఖా ద[illegible] అన్యోన్యంగా ఉండటం కిటికీ లోంచి [illegible] కాలం గడుపుతున్నా నీ మధ్య.

రంగడి కళ్ళు పడితే లక్ష్మి ఎప్ప[illegible] మయ్యేది. అదృష్టవశాత్తు లక్ష్మి [illegible] బయటకు రాదు కనుక ఇంకా రంగడి [illegible] లేదు. ఆ రాత్రి ఎందుకనో విక్రమ్[illegible] దగ్గర కనిపించలేదు.

తొమ్మిది పది గంటల సమయంలో ఆర్తనాదాలు, కేకలు వినిపించాయి. అవుట్ హౌస్ దగ్గర, వణికే కాళ్ళతో దడదడా కొట్టుకునే గుండెను చేతితో అదుముకుంటూ పని మనిషిని తోడు తీసుకుని వెళ్ళాను.

రక్తపు మడుగులో చచ్చి పడి ఉన్నాడు రంగ. గుండెల్లో చాకు గుచ్చుకొని చనిపోయి ఉంది లక్ష్మి.

ఏదో మిషతో విక్రమ్‌ను పొరుగూరు పంపించి లక్ష్మిని బలాత్కారం చేయబోయిన రంగను కత్తితో పొడిచి చంపి, ఈ అవమానం జరిగాక భర్త విక్రమ్‌ను చూడలేక మానవతి లక్ష్మి తన ప్రాణం కూడా తీసుకొందని అర్థమయింది.

అప్రయత్నంగా నా కంటి వెంట ధారాపాతంగా కన్నీరు కురవసాగింది.

మేనల్లుడు రంగ మరణించాడని దుఃఖించుతున్నా ననుకున్నారు అక్కడ చేరిన వారు.

మందర స్వప్నంలా తెల్లవారి లేచిన దగ్గర నుంచి కనిపించే విక్రమ్—లక్ష్మిల అన్యోన్య ప్రేమ సరాగం ఇక చూడలేనని నేను దుఃఖిస్తున్నానన్న సంగతి ఎవరికీ తెలీదు! ★